

మధ్యవర్తిత్వంతో వివాదాలు పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి

ప్రజాశక్తి - కడప

వివాదాలను పరిష్కరించే మంచి పద్ధతి మధ్యవర్తిత్వం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జి.శ్రీదేవి అన్నారు. సోమవారం జిల్లా కోర్టులోని న్యాయ సేవ సదన్‌లో 'మధ్యవర్తిత్వం' పై న్యాయవాదులకు 40 గంటల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యవర్తిత్వం అనేది ఒక ప్రక్రియ, ఇది వివాదాలను పరిష్కరిస్తున్న మంచి పద్ధతి అన్నారు. ఖర్చు, సమయాన్ని ఆదా చేస్తుంది అని తెలిపారు. కార్యక్రమంలో పీజీ సురేష్, రిసోర్స్ పర్సన్, ట్రైనం జి.జ్యోతి, న్యాయవాదులు పాల్గొన్నారు.

రైతులకు అండగా నిలుస్తాం

- తక్షణమే నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి
- పరిహారం అందే వరకూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తాం
- రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ
- మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్



జగన్‌కు సమస్యను వివరిస్తున్న మహిళా రైతులు

ప్రజాశక్తి- లింగాల

ఎన్నికల సమయంలో గొప్పగా హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయడంలో విస్మరించి రైతులను మోసగించారని మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. పుడమి పుత్రులకు పావల వడ్డీ రుణాలు , రైతు భరోసా కింద ఇవ్వాల్సిన సొమ్ము , ఇన్‌పుట్ సబ్సిడీ అమలు చేయకుండా దగా చేశారు అని, ఇ రకమైన ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెస్తాం అని ఆయన అన్నారు. ఆయన సోమవారం మండల పరిధిలోని తాతిరెడ్డి పల్లె, కోమన్నూతల ప్రకృతి వైపరీత్యానికి నేలకొరిగిన అరటి పంటను పరిశీలించారు. నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడారు. అప్పులు చేసి మరి పంటలు సాగు చేశామని, పంట చేతికందే సమయంలో దెబ్బతిన్నడంతో తీవ్రంగా నష్టం పోయామని మహిళ రైతులు వాపోయారు. అనంతపురం జిల్లా యల్లనూరు మండలం నేర్జాంపల్లి చెందిన రైతు ఇద్దరు ఆత్మహత్యయత్నం పాల్పడిన ఇద్దరి రైతుల కుటుంబ సభ్యులు జగన్ ముందు బోరున విలపించారు. నష్టపోయిన రైతులను పలు అంశాలపై అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని చెర్లపల్లె, ఎగువపల్లె, పార్నపల్లె, గ్రామాల్లో 4వేల ఏకరాలలో పంట దెబ్బతిన్నాయని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. పంట నష్టంపై ఉద్యానశాఖ అధికారులతో జగన్ చర్చించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పండిన అరటి పంటకు విదేశాలలో మంచి డిమాండ్ ఉందని గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రైతుల కోసం పులివెందుల ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజీ రూ. 25 కోట్లతో నిర్మించి ప్రారంభించామన్నారు. దాని యుజర్ ఏజెన్సీకి వాడుకోవడం లేదన్నారు. రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తోందన్నారు యుజర్ ఏజెన్సీ ద్వారా 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగి ఉందన్నారు. గత ప్రభుత్వంలో రైతులు నేరుగా అరటి పంటను కోల్డ్ స్టోరేజ్ నుంచి రెండు కంటైనర్లలో ఎగుమతి చేశామని చెప్పారు. నెల రోజుల కింద టన్ను రూ.26 వేలు ఉన్న అరటి ధర, ప్రస్తుతం రూ.9 వేలకు పడిపోయిందని వాపోయారు. మిర్చి, కంది, పెసర, శనగ, మినుములు ఏ పంటకూ గిట్టుబాటు ధరల లేదన్నారు. చీని రైతులకు గతంలో టన్ను రూ.లక్ష ఉండేదని, ఇప్పుడు సూట్ రూపంలో వారిని మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పార్లమెంటు సభ్యులు వై.ఎస్. అవినాష్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, మండల కన్వీనర్ బాబురెడ్డి, యుత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి ,వైసిపి నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

వారంలోగా రైతులకు నష్టపరిహారం

- ప్రతి రైతునూ ఆదుకుంటాం
- ఎకరాకు రూ.35 వేల చొప్పున చెల్లిస్తాం
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వడగండ్ల వాన,బలమైన గాలికి నియోజకవర్గంలోని లింగాల మండలంలో భారీ పంట నష్టం వాటిల్లిందని, వారంలోగా బాధిత రైతులకు పరిహారం అందిస్తామని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం లింగాల మండలంలో దెబ్బతిన్న అరటి పంటలను పరిశీలించిన అనంతరం పట్టణంలోని తన నివాసం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎపుడు లేని విధంగా వేల ఎకరాల్లో వడగండ్ల వాన, బలమైన గాలికి మూడు వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. పంట నష్టం జరిగిన 12 గంటల్లోనే నష్ట పరిహారం నివేదికలు తయారు చేస్తూ ప్రభుత్వం స్పందిస్తూ ఉంటే జగన్ మాత్రం నాలుగు సంవత్సరాల్లో మన ప్రభుత్వం వస్తుంది అపుడు రైతులను ఆదుకుంటామని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పరామర్శ యాత్ర కాస్తా జైత్ర యాత్రగా సాగిందన్నారు. 2024కు ముందు అరటి పంటకు నష్ట పరిహారం హెక్టర్ కు రూ. 25 వేలు ఉంటే కూటమి అధికారంలోకి రాగానే రూ. 35 వేలకు పెంచామని చెప్పారు. రూ.25 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్ నిర్మిస్తే దానిని ప్రభుత్వం వినియోగంలోకి తీసుకురాలేదు అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతులతో చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ పాలనలోనే కోల్డ్ స్టోరేజ్ నిర్మాణ పనులు పూర్తి చేయలేదన్నారు. కోల్డ్ స్టోరేజ్ వద్ద నీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా కోసం జనరేటర్ కూడా ఏర్పాటు చేయలేదు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లించందని చెప్పారు. స్టోరేజ్ యూజర్ ఏజెన్సీలకు ఈ నెల 28న కలెక్టర్ ఆధ్వర్యంలో బిడ్డింగ్ ఉందని చెప్పారు. ప్రస్తుతం నష్ట పోయిన ప్రతి రైతుకు పిలకలు ఉచితంగా ఇచ్చి వారిని ఆదుకోవాలని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్తే న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారన్నారు. అరటి మాత్రమే కాకుండా ఆకుల తోటలు,బొప్పాయి, దానిమ్మ ,మొక్క జొన్న పంటలు కూడా దెబ్బ తిన్నట్లు సమాచారం ఉందని, దెబ్బ తిన్న ప్రతి ఒక్క పంట రైతులకు ఎకరాకు రూ.35 వేలు నష్ట పరిహారం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రమణారెడ్డి, బొజ్జా మైసురా రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె ఎంఇఒగా సుజాత

ప్రజాశక్తి- కడప అర్బన్ : చింతకొమ్మదిన్నె నూతన మండల విద్యాశాఖ అధికారి – 1గా పి. సుజాతను ఆర్‌జెడి నియమించారు. సోమవారం మధ్యాహ్నం ఆమె విధుల్లో చేరారు. ఆమెకు ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో విద్యాభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ–2 బానాల రమాదేవి, పిఆర్‌టియు నాయకులు గుజ్జల తిరుపాల్, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ ఛాంపియన్లుగా నాగరాజు, నితిన్

ప్రజాశక్తి - కడప : న్యాయశాఖ ఉద్యోగుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలుగా నాగరాజు – నితిన్ జోడి నిలిచింది. కడప నగరం పకీరుపల్లెలోని పివిఆర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన న్యాయశాఖ ఉద్యోగుల బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు న్యాయమూర్తి రామారావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ విచ్చేసి విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో క్రీడాకారులు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని చక్కటి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని అభినందించారు. కాగా టోర్నీలో రన్నరప్‌గా నరసింహారెడ్డి – ప్రభాకర్ రెడ్డి జోడి నిలిచింది. అంతర్జాతీయ అంపైర్ గా బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లాకు చెందిన ఎస్. జిలానీబాషాను టోర్నమెంటు సందర్భంగా ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగరాజు, జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి, కోశాధికారి గుప్తా, కృష్ణ ప్రసాద్, అహ్మద్, బ్యాట్మెంటన్ సంఘం ప్రతినిధులు సోనీ శ్యాముల్, వెన్నెల పాల్గొన్నారు.

పిల్లల భవిష్యత్తు కోసం కస్తూర్బాలో చేర్చండి

ప్రజాశక్తి-కాశినాయన : మండలంలోని వరికుంట్ల కస్తూర్బా పాఠశాలలో ఆడపిల్లల చేరిస్తే వారి భవిష్యత్తు బాగుంటుందని మండల విద్యాశాఖ అధికారి నిర్మల తెలిపారు సోమవారం ఆమె మండలంలోని బాలరాజు పల్లిలో పిల్లల తల్లిదండ్రులతో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వరికుంట్ల వద్దనున్న కస్తూర్బా బాలికల పాఠశాలలో హాస్టల్ వసతి ఉందని, అక్కడ మంచి భోజనం అందజేస్తారని తెలిపారు. నాణ్యమైన విద్యాబోధన ఉంటుందన్నారు. బాలికలను చేర్పించాలని కోరారు.ఆమె వెంట ఎస్ఒ మెర్సీ రాణి, ఎంఆర్‌సి సిబ్బంది ఉన్నారు.

రాములోరి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంటిమిట్ట : శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు ఆవిష్కరించారు. స్థానిక తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం బోర్డు సమావేశం అనంతరం ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుండి 14వరకు శ్రీ కోదండరాముని బ్రహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు. 5 న అంకురార్పణంతో ప్రారంభమవుతాయన్నారు. ఇందులో భాగంగా 9న హనుమంత వాహనం, 10న గరుడవాహనం, 11న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం టిటిడి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఏప్రిల్ 12న రథోత్సవం, ఏప్రిల్ 14న చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలో ఇఒ శ్రీ జె.శ్యామలరావు, అదనపు ఇఒ సి.హెచ్ వెంకయ్య చౌదరి, జెఇఒ శ్రీ వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

వృక్షశాస్త్ర అధ్యాపకుడికి డాక్టరేట్

ప్రజాశక్తి - కడప



రాజశేఖర్‌రెడ్డి

ప్రభుత్వ పురుషుల కళాశాలలో వృక్షశాస్త్ర విభాగాధిపతిగా పనిచేస్తున్న నందిమండలం రాజశేఖర్‌రెడ్డికి యోగివేమన విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈయన ఆచార్య మధుసూదన్‌రెడ్డి పర్యవేక్షణలో 'డొమెస్టికేషన్ ఆఫ్ వైల్డ్ ఆర్నమెంటల్ ప్లాంట్స్ ఆఫ్ శేషాచలం బయోస్ఫియర్ రిజర్వ్, ఆంధ్ర ప్రదేశ్, ఇండియా' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. పరిశోధనలో అడవులలో పెరిగే అలంకర మొక్కలను ఉద్యానవనాలు, గృహాలు, పార్కుల అలంకరణ ఏవిధంగా వినియోగించుకోవచ్చునో వివరించారు. ఈ పరిశోధనలో భాగంగా ఈయన ఐదు అంతర్జాతీయ పరిశోధనా పత్రాలను సమర్పించడంతో పాటు ఒక కొత్త వృక్షజాతిని (కాక్లోస్పెర్మం పాలకొండన్స్) గుర్తించారు. ఈ సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సులర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య పద్మ, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కృష్ణారావు, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్సెస్ ఆచార్య దాము, రీసెర్చ్ సూపర్‌వైజర్ ఆచార్య మధుసూదన్ రెడ్డి, వృక్షశాస్త్ర విభాగపు అధ్యాపకులు, ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవీంద్రనాథ్, అధ్యాపకులు, కుటుంబ సభ్యులు నందిమండలం రాజశేఖర్ రెడ్డిని అభినందించారు.

'మాకు న్యాయం చేయండి'

ప్రజాశక్తి - కడప : 'మా కుమారుడిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించి న్యాయం చేయాలని తల్లిదండ్రులు గంగాదేవి, కృష్ణ కోరారు. సోమవారం పాత రిమ్స్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాము కమలాపురం నియోజకవర్గం వల్లూరు మండలం కొప్పోలి హరిజనవాడకు చెందిన వారమని పేర్కొన్నారు. తమ రెండవ కుమారుడు అన్వేష్ గత ఏడాది జనవరి 1న అనుమానితంగా మృతిచెందారని పేర్కొన్నారు. రైస్ మిల్లు పిచ్చిరెడ్డి అన్నదమ్ములు, కొండి పోగుల వంశీ, నవీన్, మరో వ్యక్తి తన కుమారుడిని హత్య చేశారని తెలిపారు. పోలీసులు స్టేషన్‌లో కేసు నమోదు చేసినా పూర్తి స్థాయిలో పోలీసులు విచారించలేదని పేర్కొన్నారు. వారి వద్ద నుంచి డబ్బులు తీసుకొని కేసును నీరుగార్చారన్నారు. నిందితులు మాత్రం బయట దర్జాగా తిరుగుతు న్నారని తెలిపారు. ఈ కేసు వెనక ఎస్‌పి స్థాయి నుండి, ఉన్నత అధికారుల వరకు, రాజకీయ పెద్దల అండతో కేసును తప్పుదోవ పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుని హత్య జరిగిన విషయంలో న్యాయం జరిగేంత వరకు పోరాటం సాగిస్తామన్నారు. నిందితులకు కఠినమైన శిక్ష పడేంత వరకు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని తెలిపారు.


పట్టాభిషేక మహోత్సవాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఏప్రిల్ 9న ఉదయం 10 గంటలకు కడప మరియాపురంలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించే సగినాల పాల్ ప్రకాష్ బిషప్ పట్టాభిషేక మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కడప అపోస్తలిక పాలన అధికారి బిషప్ డాక్టర్ గాలి బాలి కోరారు. సోమవారం స్థానిక బిషప్ హౌస్ లో వికర్ జనరల్ తలారి బాలరాజు అధ్యక్షతన స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిషప్ గాలి బాలి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుండి 30 మంది బిషప్‌లు పాల్గొంటారన్నారన్నారు. ఢిల్లీ నుంచి కతోలిగా ముఖ్య ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి వివిధ విభాగాలకు సంబంధించిన ప్రతినిధులతో కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పారు.

మేయర్‌కు షోకాజ్ నోటీస్

- వర్ధిని కన్‌స్ట్రక్షన్‌పై ఎమ్మెల్యే ఫిర్యాదు
- 10 సివిల్ పనులపై విచారణ షురూ
- జిహెచ్‌ఎంసి-యాక్టు ఉల్లంఘనపై విజి'లెన్స్'



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప మేయర్ కె.సురేష్‌బాబుకు ఎపి మున్సిపల్ అడ్మిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ షోకాజ్ నోటీసు సోమవారం జారీ చేసింది. జిహెచ్‌ఎంసి–1955 యాక్టు నిబంధనల్ని ఉల్లంఘించడంపై కడప ఎమ్మెల్యే మాధవి ఫిర్యాదు మేరకు ప్రభుత్వం కదిలింది. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేయర్ తన సతీమణి పేరుతో ఉన్న వర్ధిని కన్‌స్ట్రక్షన్స్ కాంట్రాక్టు చేపట్టిన సివిల్ పనులు చేపట్టడంపై షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు పేర్కొంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపా ర్టుమెంట్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్టుమెంట్‌కు విచారణకు ఆదే శించింది.

ఉల్లంఘనలు ఇవీ!

జిహెచ్‌ఎంసి–1955 యాక్టు నిబంధనలను ఉల్లంఘించి, తన సతీమణి జయశ్రీ పేరుతో వర్ధిని కన్‌స్ట్రక్షన్‌తో సివిల్ పనులు చేసిన నేపథ్యంలో సభ్యుని డిస్క్వాలిఫైకి అవకాశం ఉన్నట్లు పేర్కొంది. జిహెచ్‌ఎంసి–1955 యాక్టు నిబంధనల ప్రకారం మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన నాయకుని కుటుంబసభ్యులు ఎవరైనా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎటువంటి కాంట్రాక్టు పనులు చేపట్టరాదనే నిబంధనలు ఉల్లంఘించకూడదని జిహెచ్‌ఎంసి నిబంధనలు చెబుతున్నట్లు పేర్కొంది. మూడు దశాబ్దాలుగా రాజకీయాల్లో చురుకుగా ఉంటూ చిన్నచౌక్ సర్పంచ్ మొదలుకుని కార్పొరేటర్ పనిచేసిన అనుభవాన్ని కలిగి ఉండి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంట్రాక్టు పనులు, ఉద్యోగ నియామకాల్లో వేలు పెట్టకూడదని తెలిసి చేశారని, స్థానిక సంస్థల్లో వేలు పెడితే డిస్క్వాలీపై అవుతారని తెలిసి చేపట్టారని పేర్కొన్నారు. జోక్యం చేసుకుంటే జిహెచ్‌ఎంసి–1955 యాక్టులోని సబ్‌రూల్ 01లో 22 రూల్ సబ్ సెక్షన్–2 కింద ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ అతని భాగస్వామ్యం, జాయింట్ హిందూ ఫ్యామిలీ, ఇతర సభ్యులు, ఫ్యామిలీతో అనుబంధం కలిగిన వ్యక్తులకు ఉద్యోగ నియామకాలు మొదలుకుని ఆసక్తి చూపితే ఎన్నికైన సభ్యులు డిస్క్వాలిఫై అవుతారు. మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన మేయర్ ఉద్దేశపూర్వకంగా చట్టాలను ఉల్లంఘించారని షోకాజ్ నోటీసు పేర్కొంది.

వీటిపైనే విజిలెన్స్ ఫోకస్

మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా కె.సురేష్‌బాబు బాధ్యతలు చేపట్టిన తేదీ వివరాలను విజిలెన్స్ ఆరా తీస్తోంది. వర్ధిని కన్‌స్ట్రక్షన్ క్లాస్–5 రిజిస్ట్రేషన్ తేదీలు వివరాలను, ఇందులో భర్తీ చేసిన సభ్యులైన మేయర్ కె.సురేష్‌బాబు, ఆయన కుమారుడు కె.అమరేష్, మేయర్ సతీమణి కె.జయశ్రీ, ఇతర సభ్యుల వివరాలను పరిశీలించనుంది. వాటి జిఎస్‌టి రిజిస్ట్రేషన్స్ కాపీలను, మేయర్ జమానాలో వర్ధిని కన్‌స్ట్రక్షన్స్ చేపట్టిన లక్షలాది రూపాయల పనుల కేటాయింపులు, వాటి అంచనాలు, పూర్తి చేసిన పనుల వివరాలు, రూ.33.65 లక్షల బిల్లుల చెల్లింపులు, పెయిర్ చేసిన ఏజెన్సీ, అగ్రిమెంట్ల నిర్వహణ, ప్రారంభానికి నోచని మిగిలిన పనుల వివరాలను పరిశీలించనున్నట్లు తెలుస్తోంది.

చేపట్టిన పనులు వివరాలివీ!

కార్పొరేషన్‌లోని 12వ డివిజన్ పకీర్‌పల్లిలో రూ.లక్షతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. సదరు డివిజన్ పరిధిలో ఆర్‌ఆర్ అండ్ సిసి అప్రోచ్ పొడవునా రూ.10 లక్షలతో సంజన్న సర్కిల్ నుంచి వక్రాస్ కాంపౌండ్ గోడ నిర్వహణ శ్రీనగర్ కాలనీలో రూ.3.60 లక్షలతో సిమెంట్‌రోడ్డు రూ.3.95 లక్షలతో శ్రీనగర్ కాలనీ (బైపాస్) మెయి న్‌రోడ్డు పనులు చేపట్టారు. ఎకోపార్కు సమీపంలో రూ.4.96 లక్షలతో మేజర్ వాటర్‌స్ట్రోమ్ డ్రెయిన్, కెఎస్ నగర్ టు నానాపల్లి ప్రాంతంలో రూ.4.92 లక్షలతో మేజర్ వాటర్ స్ట్రోమ్డ్ డ్రెయిన్, రూ.ఐదు లక్షలతో విశ్వేశ్వరయ్య సర్కిల్ నుంచి పటేల్ రోడ్డు, రాజీవ్ మార్గ్ రోడ్డు, ఎస్‌బిఐ, హిమాలయ హాస్పిటల్ వరకు మేజర్ స్ట్రోమ్ వాటర్ డ్రెయిన్, రూ.2.25 లక్షలతో మాచుపల్లి బస్టా ండు నుంచి అంతర్గత కనెక్షన్ నిర్మాణానికి పూర్తి చేశారు.

అగ్రిమెంట్ పనుల వివరాలు..

4వ విడిజన్ పరిధిలోని చర్చి నుంచి బుడ్డాయపల్లి వరకు రూ.9.98 లక్షలతో ఫ్యాచ్‌వర్కు పనులకు అగ్రిమెంట్ చేసుకున్నట్లు గుర్తించింది. రూ.9.98 లక్షలతో బుడ్డాయపల్లి సచివాలయ ప్రాంతంలో సిసిరోడ్డు పనులు చేపట్టాలని అగ్రిమెంట్ కుదుర్చుకున్నట్లు పేర్కొంది.

మేయర్ సమాధానం చెప్పాలి : శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్ : అవినీతి, అక్రమాలకు పాల్పడిన మేయర్ సురేష్ బాబుకు ప్రభుత్వం షోకాజు నోటీసు జారీ చేసిందని, దీనిపై ఆయన 15 రోజుల్లో సమాధానం చెప్పాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశారు. అధికారం ఉంది కదా అని కడపలో ఇద్దరు వ్యక్తులు దోపిడీలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. పూర్తి ఆధారాలతో అవినీతి బయట పడిందని అందుకే ప్రభుత్వం షోకాజు నోటీసు జారీ చేసిందని చెప్పారు.

23వ డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించండి

- బుగ్గవంక ప్రహరీ వెంబడి రోడ్డు లేక ఇబ్బందులు
- 4, 5 రోజులకు ఒకసారి తాగునీరు
- సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో నాయకుల దృష్టికి సమస్యల వెల్లువ
- పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపు



ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని 23వ డివిజన్ ప్రాంతాలైన రైతు బజారు, బుగ్గ వంక, నాగరాజుపేటలలో అనే సమస్యలున్నాయని, వాటిని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా చైతన్య యాత్ర 2 వ డివిజన్‌లో నిర్వహించారు. స్థానికుల నుంచి సమస్యల వెల్లువ సిపిఎం దృష్టికి వస్తున్నాయి. బుగ్గ వంక ప్రహరీ వెంబడి రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవిలో 4,5 రోజులకు ఒకసారి నీరు వస్తున్నాయని చెప్పారు. విద్యుత్‌లైట్లు వెలగకపోవడంతో రాత్రులు విష సర్పాల బారిన పడుతున్నామని తెలిపారు. రేషన్‌కార్డులో పేర్లు ఉన్న వారందరూ వేలిముద్ర వేయాలని ప్రభుత్వం చెప్తుందని, ఇకెవైసి గడువును పెంచేలా కృషి చేయాలని సిపిఎం నాయకులను కోరారు. రైతు బజార్లో బినామీల బెడద ఎక్కువగా ఉందని, షాపులు రైతులకు కాకుండా దళారీలకు కేటాయిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై స్పందించిన సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్ మాట్లాడుతూ నాగరాజు పేట బుగ్గ వంక నిర్వాసితులకు మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. రోడ్లు, డ్రెయినేజీ, వీధిలైట్లు, తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, డ్రెయినేజీ సమస్య దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. బుగ్గ వంక నిర్వాసితుల కాలనీలో రోడ్డు పైన కంకర వేసి 20 రోజులు అవుతున్నా ఇంతవరకు సిసి రోడ్డు వేయలేదని, ప్రజలు నడవాలంటే చాలా తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాలు ఉత్సవ విగ్రహాలా ఉన్నాయని తెలిపారు. తక్షణమే వాటికి విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేసి, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నాగరాజుపేటలో 4 రోజుల నుంచి నీళ్లు రాలేదని, రంజాన్, ఉగాది పండగ దృష్టిలో పెట్టుకుని మంచినీళ్లు ఇవ్వాలని పేర్కొన్నారు. నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాకపోతే చలో కార్పొరేషన్ చేపడుతామని హెచ్చరించారు. పోరాటంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యటనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి. దస్తగిరి రెడ్డి, నగర కమిటీ సభ్యులు జమీల, సరిత, విజయ్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్



డిఆర్‌ఒకు వినతి పత్రం అందజేస్తున్న మనోహర్

నగరంలోని జిజిహెచ్‌లో పని చేస్తున్న ముగ్గురు సెక్యూరిటీ గార్డ్సను, శానిటేషన్ సూపర్‌వైజర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో డిఆర్‌ఒకు వినతి పత్రం అందజేశారు. కడప జిజిహెచ్‌లో క్స్‌పోర్ట్ సెక్యూరిటీ సర్వీస్‌లో కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. సంవత్సరాల తరబడి పని చేసినటువంటి కార్మికులు తొలగించడం అన్యాయమని తెలిపారు. జీవో నంబర్ 549 ప్రకారం రూ.16 వేలు ఇవ్వాల్సి ఉండగా, శానిటేషన్ వారికి దాదాపు కేవలం రూ.12,403 వేతనం, సెక్యూరిటీ వారికి రూ.10వేలు మత్రమే ఇవ్వడం దారుణమని చెప్పారు. సక్రమంగా పిఎఫ్, ఇఎస్ఐ కట్టమని అడగడంతో అనేక కారణాలు మోపి సంతలో సరుకులా విధులకు వద్దని చెప్పడం దారుణమని పేర్కొన్నారు. తొలగించిన కార్మికులను విధులను తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామన్నారు. అకారణంగా తొలగించడంపై ఎక్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌ను విచారించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఏమి జరిగినా ఎ1, ఎక్స్‌పోర్ట్, సబ్ కాంట్రాక్టర్ దే బాధ్యతని తెలిపారు. కార్యక్రమంలో ఉదయ్, మహేష్, హరి పాల్గొన్నారు.

వీధి వ్యాపారులకు గొడుగులు అందజేత



గొడుగులు అందజేస్తున్న ఆర్ఎం


ప్రజాశక్తి - కడప : మండుటెండలో రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకునే వారికి కాస్త ఊరట కలిగే విధంగా సోమవారం కడప కెనరా బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో బ్యాంక్ రీజినల్ హెడ్ కె. మురళీ మోహన్ గొడుగులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కాసుమారు 60–80 గొడుగులను పంపిణీ చేసి, సమాజహితంపై బ్యాంక్ నిబద్ధతను మరొక్క సారి ప్రదర్శించారు. ఈ మహత్తర కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్లు ఎస్. రమేష్, షఫీక్‌అహ్మద్, విలియం, అవినాష్, మధుకర్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ముందస్తు ప్రణాళికతో వడదెబ్బను అధిగమిద్దాం

ప్రజాశక్తి - కడప

ముందస్తు చర్యలు చేపట్టి అధిక ఉష్ణోగ్రత, వేడిగాలులు కారణంగా వచ్చే వడదెబ్బ (సన్ స్ట్రోక్), డీహైడ్రేషన్ వంటి సమస్యలను అధిగమించాలని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో 'తాగునీటి కొరత, వేసవి వడగాల్పులు, వడదెబ్బ, ముందస్తు జాగ్రత్త చర్యలు' పై జడ్‌పి సిఇఒ ఓబులమ్మ, జిల్లా అదనపు వైద్యాధికారి ఉమామహేశ్వర కుమార్‌లతో కలిసి డిఆర్ఒ జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ముందస్తుగానే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రెండు నెలలు ఇదే పరిస్థితి ఉంటుందని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. అన్ని మండలాల్లో ఎక్కడా కూడా తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఒలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ఉపాధి పనులు జరిగే ప్రాంతంలో షెడ్లు, మంచినీటి సౌకర్యం కల్పిం చడంతో పాటు తగినన్ని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని డ్వామా అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో రద్దీగా ఉండే ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర గ్రీన్ తెరలను ఏర్పాటు చేయించాలన్నారు. కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్‌రమాదేవి, డ్వామా పీడీ అదిశేషారెడ్డి, ఆర్డబ్ల్యుఎస్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న ఎన్ఆర్ఐ విభాగం

ప్రజాశక్తి - కడప అర్బన్ : పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కడప నగరంలోని ఎన్ఆర్ఐ కార్యాలయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ విభాగం కువైట్ ఉపాధ్యక్షులు రహమతుల్లా ఆధ్వర్యంలో నగరంలోని పరిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నగరంలో అత్యధికంగా కష్టపడి నగరాన్ని పరిశుద్ధంగా ఉంచడంలో ప్రత్యక్ష పాత వహిస్తున్న పరిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేయడం చాలా మంచి కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శ మసాపేట శివ, టిడిపి సీనియర్ నాయకులు నరసింహ పాల్గొన్నారు.


సిఐస్‌తో మాట్లాడుతున్న డిఎస్‌పి రాజేంద్రప్రసాద్

మాస్ కాపీయింగ్‌కు తావివ్వరాదు

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

పదవ తరగతి పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కు తావివ్వరాదని మైదుకూరు డిఎస్‌పి రాజేంద్రప్రసాద్ సూచించారు. మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగే పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని సోమవారం డిఎస్‌పి పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో అధికారులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎక్కడ ఏ సమస్య లేకుండా చూడాలని అధికారులను కోరారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన పలు సూచనలు చేశారు.

పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి - ముద్దనూరు

పిల్లలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని కార్మికశాఖ అసిస్టెంట్ ఆఫీసర్ ఎవి ప్రసాద్ తెలిపారు. కార్మిక శాఖ, మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం బాల కార్మికులను గుర్తించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మండల కేంద్రంలో పలు దుకాణాలు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ బడికి వెళ్లాల్సిన పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాలుగు రోడ్ల సమీపంలో ఉన్న రెండు దుకాణాల్లో ఇద్దరు బాల కార్మికులను గుర్తించి, వివరాలు సేకరించినట్లు చెప్పారు. దుకాణదారులకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ జి.మహేష్, సచివాలయ మహిళా పోలీసులు ఆకాంక్ష, శివజ్యోతి పాల్గొన్నారు.

అల్లాడుపల్లెలో అన్నదానం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థాన ఆవరణలో సోమవారం భద్రకాళి సమేత వీరభద్రస్వామి అన్నదాన సత్రంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఆలయ ఇ.ఒ శ్రీనివాసులు, ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శించుకున్న భక్తులు అన్నదానంలో పాల్గొన్నారు. వీరభద్ర స్వామితోపాటు భద్రకాళి అమ్మవారు, కేదారేశ్వర స్వాములకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

25 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లో ఐటి సంస్థ నిర్వహించిన ఇంటర్వ్యూల్లో 25 మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చినట్లు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వినోద్, ప్లేస్‌మెంట్ అధికారి సుందర్ శ్రీనివాస్ తెలిపారు. 34 మంది ఆర్కేవ్యాలీ ఇంటర్వ్యూలకు హాజరుకాగా, 25 మందిని కంపెనీ ప్రతినిధులు సెలెక్ట్ చేసినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సోమవారం ఆర్కేవ్యాలీ క్యాంపస్‌లో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, డీన్ అకడమిక్స్ రమేష్ కైలాస్ అభినందించారు.

నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

- ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మహేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి - చక్రాయపేట

రాబోయే వేసవి కాలంలో నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సోమవారం ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను చక్రాయపేట మండల టిడిపి ఇన్‌ఛార్జి తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డి కోరారు. భవిష్యత్తులో మరింత నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని, ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి సమస్య తీర్చడానికి రాచపల్లి వద్ద ఉన్న పంప్ హౌస్‌లో పాడైన మోటార్లను, అక్కడక్కడ దెబ్బ తిన్న పైప్‌లైన్‌ను వెంటనే బాగు చేయాలన్నారు. కాంట్రాక్టు కూడా మంచి వారికి ఇచ్చి ప్రజలకు వీలైనంత త్వరగా పాపాఘ్ని నది నీరు బయట గ్రామాలకు చేరేలా కృషి చేయాలని సూచించారు. గొట్లమిట్ట గ్రామంలో భూమి సమస్య పరిష్కరించాలని తహశీల్దార్ విజయకుమారిని కోరారు. భూమి ప్రభుత్వం జరిగిన విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడానికి విలువ ఉంటుందని మహేశ్వర్‌రెడ్డి ఆమె దృష్టికి తెచ్చారు. పలువురు సీనియర్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బూడిద రాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఆర్‌టిపిపి నుంచి బూడిద ఇతర ప్రాంతాలకు తరలించే క్రమంలో బూడిద రోడ్లపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ తిమోతి సూచించారు. కొన్నిరోజులుగా సమీప గ్రామాల వారికి ఈ బూడిద రవాణాతో పంట పొలాలపై, ఇళ్లపై దుమ్ము పడుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వాహనాలు వేగంగా వెళుతున్నాయని, గ్రామాల వారు ప్రమాదాల బారిన పడుతున్నారని ఇటీవల కాలంలో ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ క్రమంలో సోమవారం పోలీస్‌స్టేషన్‌లో బూడిద రవాణా చేస్తున్న వారితో, సమీప గ్రామాల వారితో ఎస్ఐ సమావేశం నిర్వహించారు. బూడిద రవాణాలో కింద పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టలు కప్పాలని, లోడు తక్కువ వేసుకోవాలని సూచించారు. వాహనాలు నిదానంగా వెళ్లాలని పేర్కొన్నారు. మోటార్ వాహనాల చట్టాన్ని ఉల్లంఘించవద్దని ఎస్ఐ తెలిపారు.


వాహనదారులు, ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ఐ తిమోతి

కనీస సౌకర్యాలు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

మైదుకూరు పట్టణం నానుబానుపల్లి రోడ్డు సంక్షేమ హాస్టల్ ఎదురుగా ఉన్న సుందరయ్య కాలనీకి కనీస వసతులు కల్పించాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ పేదలు నివసించు సుందరయ్య కాలనీలో కనీస వసతులు లేవన్నారు. తొమ్మిదేళ్లుగా పేదలు నివాసం ఉంటున్నా వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయలేదన్నారు. వెంటనే వారికి ఇంటి పట్టాలిచ్చి, వసతులు కల్పించాలన్నారు. ఇంటి నెంబర్లు కూడా కేటాయించాలన్నారు. సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి సౌకర్యం లేక పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తాగునీటి సౌకర్యం, కరెంటు మీటర్లు వెంటనే ఏర్పాటు చేయాలి డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్, మండల కమిటీ సభ్యులు గురయ్య, బీబీ, సుధాకర్, ఇమామ్, వాసు, నాయకులు రవి, లక్ష్మిదేవి, పోలయ్య, థామస్, లక్ష్మీదేవి, హుస్సేన్, కాలనీవాసులు పుల్లయ్య, బాలరాజు పాల్గొన్నారు.


సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్న కాలనీవాసులు

అవగాహనతోనే క్షయ అంతం

ప్రజాశక్తి- కడప అర్బన్

నెహ్రూ యువ కేంద్రం, కానాల సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నగరంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ జిల్లా మెడికల్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గుణశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1882లో డాక్టర్ రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికి కారణమైన మైకో బాక్టీరియం ట్యూబర్క్యులోసిస్‌ను కనుగొన్న సందర్భాన్ని స్మరించుకుంటూ ఈ దినోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. అనంతరం 'క్షయ వ్యాధి నిర్మూలనలో విద్యార్థుల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం జిల్లా యువజన అధికారి మణికంఠ, వివేకానంద మహిళా డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్ డిఎస్.ఆర్. మనోహర్ రెడ్డి, డైరెక్టర్ మధుసూధన్‌రెడ్డి, కానాల సేవా ట్రస్ట్ అధ్యక్షుడు కానాల ఈశ్వరయ్య, మీకోసం విష్ణు వర్ధన్, అమ్మసేవాసమితి శివశంకర్, బాసట సేవా సంస్థ సభ్యులు విజయ్ కుమార్,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ అశోక్, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు. **గోపవరం :** బద్వేల్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె గ్రామంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని బద్వేల్ ఎన్‌జిఒ హోమ్‌లో క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సమావేశాలు ర్యాలీలు నిర్వంచారు. ఈ సందర్భంగా డాక్టర్ జె. వినయ్ కుమార్, డాక్టర్ డిప్యూటీ సివిల్ సర్జన్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పట్టణ ఆరోగ్య కేంద్రం కోటవీధి, సురేంద్ర నగర్, గాంధీనగర్, గ్రామీణ ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **చాపాడు :** క్షయ (టిబి) వ్యాధి రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా సోమవారం ప్రజలకు టిబి వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి వ్యాధి లక్షణాల గురించి క్లుప్తంగా వివరించారు. టిబి వ్యాధిగ్రస్తులకు చికిత్స సమయంలో ప్రభుత్వం నెలకు రూ.1000 పోషకాహర నిమిత్తం ఇస్తుందన్నారు. అనంతరం క్షయ వ్యాధి నివారణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైద్యు లు శ్రీవాణి, కావ్య మాధురి, ఓబులేసు, ఆరోగ్య విస్తరణ అధికారి ఎం రాఘవయ్య, ఆశ నోడల్ అధికారి సుకన్య, సూపర్వైజర్స్ సరస్వతి, బాబుల్‌రెడ్డి, టి.ప్రసాద్, టిబి సూపర్‌వైజర్ సురేష్, ఫార్మసీ అధికారి జి.సుభాషిణి, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతి, స్టాఫ్ నర్స్ శిల్పాయం, ఎల్‌హెచ్‌పి కీర్తి, ఎఎన్‌ఎంలు స్రవంతి, శాంతకుమారి, సుజాత, ప్రజలు పాల్గొన్నారు. **ఖాజీపేట :** క్షయ వ్యాదిపై అవగాహన ఉంటే నయమవుతుందని వైద్యులు సూచిస్తున్నారు. రెండు వారాలకు మించి దగ్గు ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించి చికిత్స తీసుకోవాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యు రాలు అయేషా పేర్కొన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా సోమవారం వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది నాగభూషణం, అరుణకుమారి, లావణ్య, లక్ష్మి, సుప్రజ, ప్రశాంతి, శోభ పాల్గొన్నారు. **వేంపల్లె :** క్షయ వ్యాధిపై ప్రజలు అవగాహన పెంచుకుంటే దాన్ని నియం త్రించేందుకు అవకాశం ఉంటుందని సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ శేఖర్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ అంటువ్యాధి అని, అవగాహన పెంచుకోవాలన్నారు. పరీక్షల్లో క్షయ అని నిర్ధారణ అయితే 6 నెలలపాటు ఉచితంగా మందులను ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు పృథ్వీకుమార్ రెడ్డి, వైద్యనాథ్, దీప, సిహెచ్‌ఒ వెంకటరత్నం, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ వున్నిసా, ఎంపిహెచ్‌ఇఒ ఫక్రుద్దీన్, హెల్త్ సూపర్‌వైజర్ అరుణాదేవి, అంకయ్య, టిబి సూపర్‌వైజర్ సుకుమార్, సిహెచ్‌ఒలు, ఎఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. **దువ్వూరు :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ప్రజలకు ఆ వ్యాధి పట్ల అవాహన కార్యక్రమాన్ని డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రోషిణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** క్షయవ్యాధి బ్యాక్టీరియా ద్వారా సోకుతుందని, ఇది సాధారణంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుందని అర్బన్ పిహెచ్‌సి డాక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో సోమవారం క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాలుగు రోడ్లు కూడలి వరకు విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు, వైద్యాధికారులు ర్యాలీ నిర్వహించారు. హెల్త్ సూపర్వైజర్లు ఓబులేసు, సునీల్, ఎఎన్‌ఎంలు సావిత్రి, ఆశ, విద్యార్థులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : టిబిని అంతమొందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రఫిక్‌పాషా పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవ సంద ర్భంగా గవర్న మెంట్ ఏరియా హాస్పి టల్‌లో డాక్టర్ రఫీ పాషా ఆధ్వర్యంలో క్షయ వ్యాధి అవగాహన, ర్యాలీ నిర్వ హించారు. డాక్టర్ చంద్రకళ మాట్లాడుతూ ఇప్పుడు హౌస్ హోల్డ్ కాం టాక్ట్‌లో 18ఏళ్లు దాటిన వారికి టీబి స్క్రీన్ టెస్ట్ చేసి వ్యాధిని నిర్ధారణ చేస్తు న్నారన్నారు. కార్యక్రమంలో ఎస్‌టిఎస్ రవిశంకర్, ఎంపిహెచ్‌ఎస్ ముని స్వామి, టివిహెచ్ వి సునీల, ఎల్‌టి నందకిషోర్‌రెడ్డి, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రభుత్వాసుపత్రి నుంచి ర్యాలీ ప్రారంభిస్తున్న డాక్టర్ రఫిక్‌పాషా



నూతన వధూవరులకు జగన్ ఆశీర్వాదం

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె జడ్‌పిటిసి మాచిరెడ్డి రవికుమార్‌రెడ్డి కుమారుడు సాయి భైరవ ప్రీతమ్ కుమార్‌రెడ్డి వైష్ణవి నూతన వధూవరులను మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం ఆశీర్వదించారు. జిల్లా పర్యటనలో పులి వెందులకు విచ్చేసిన మాజీ సిఎం జగన్ లింగాల మండలంలో పర్యటించి అక్కడి అరటి రైతులను పరామర్శించారు. అనంతరం రోడ్డు మార్గంపై పులి వెందుల నుండి వేంపల్లెకు విచ్చేశారు. ఆయన వెంట ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఉన్నారు.

ఘనంగా ఎస్ఆర్ఐటిలో డిప్లొమా ఫేర్వెల్ డే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం డిప్లొమా జూనియర్ విద్యార్థులు సీనియర్స్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ పాండ రంగన్ రవి మాట్లాడుతూ ఈ మూడేళ్లల్లో విద్యార్థులు కోర్సు పూర్తి చేసుకోవడం, క్రమ శిక్షణతోపాటు నాలెడ్జి సంపాదించుకున్నారని తెలిపారు. కరస్పాడెంట్ వీరకళ్యాణ్‌రెడ్డి మాట్లాడుతూ మంచి పేరుతేవాలని ఆక్షాంక్షించారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.వెంక టేశ్వరరెడ్డి, సాయి రాజేశ్వరి నర్సింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ రామానుజమ్మ, సాయి రాజేశ్వరి బి.ఎడ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.బాలిరెడ్డి పాల్గొన్నారు.

అంగన్వాడీలకు శిక్షణ

ముద్దనూరు : యామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో సోమవారం ఐసిడిఎస్ సిడిపిఒ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో సూపర్‌వైజర్లు సిహెచ్ ఉమారాణి, కె భారతి పోషణ్ భీ- పదాయి భీ కార్యక్రమంపై అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. శిక్షణలో 0-3 పిల్లల నవచేతన, 3-6 పిల్లల ఆధార్ శిలా గురించి అవగాహన కలిగించినట్లు సిడిపిఒ చెప్పారు.

వేముల : వి.కొత్తపల్లిలోని జడ్‌పి హెచ్‌ఎస్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ కె హసీనా ప్రారంభించారు. ప్రధానోపా ధ్యాయుడు వై.నరసిం హరావు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణ పొంది గ్రామాల్లో తల్లుల, పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

పోటాపోటీగా క్రికెట్ పోటీలు

వేంపల్లె : ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపుల పాయ ట్రిపుల్‌ఐటి క్యాంపస్‌లో పోటాపోటీగా క్రికెట్ పోటీలు జరిగాయి. సోమవారం ఆర్కేవ్యాలీ క్యాంపస్ ఆటస్థలంలో స్పోర్ట్స్ మీట్ క్రీడా పోటీలు నిర్వహించారు. టీచింగ్, నాన్ టీచింగ్ మధ్య జరిగిన క్రికెట్ పోటీల్లో టెక్నికల్ టైగర్స్ జుట్టు విజయం సాధించింది. మొదటి టాస్ గెలిచిన ఆర్‌కెవి రైడర్స్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో 78 పరుగులు సాధించగా, బ్యాటింగ్‌కు దిగిన టెక్నికల్ టైగర్స్ జుట్టు ఒక ఓవర్ మిగిలి ఉండగానే 79 పరుగులతో విజయం సాధించింది. గెలుపొందిన జట్టు సభ్యులను డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, పరిపాలన అధికారి డాక్టర్ రవి కుమార్ అభినందించి, బహుమతులు అందజేశారు.

28న బహిరంగ వేలం

ముద్దనూరు : 2025-26 ఆర్థిక సంవ త్సరానికి బస్టాండ్, జంతువధశాలకు సంబంధించి రుసుం వసూలు చేసుకునేందుకు ఈనెల 28న పంచాయతీ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కార్యదర్శి లక్ష్మి నరసింహులు తెలిపారు. ముద్దనూరు మేజర్ గ్రామ పంచాయతీలోని బస్టాండుకు సంబంధించి వాహనాలు (లోడింగ్, అన్‌లోడింగ్) రుసుం వసూలు చేసుకునేందుకు రూ.4లక్షలు, జంతు వధశాలకు రూ.40వేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.


నోటీసులు అందజేస్తున్న ఇఒపిఆర్‌డి, పంచాయతీ కార్యదర్శి

అనుమతి లేకుండా లే అవుట్ వేస్తే కఠిన చర్యలు


- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - చాపాడు

అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా లే అవుట్‌లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈఓపీఆర్డి రాధాకృష్ణవేణి హెచ్చరించారు. సోమవారం చాపాడులో ఏర్పాటు చేస్తున్న వెంచర్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. ఈనెల 21 శుక్రవారం 'ప్రజాశక్తి'లో పుట్టగొడుగుల్లా అనుమతులు లేని వెంచర్లు' అనే కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన అధికారులు వెంచర్లు ఏర్పాటు చేస్తున్న వారిని గుర్తించి, పనులు వెంటనే ఆపాలని నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ అనుమతులు పొందిన తర్వాత రోడ్లు, పైపులైను వంటి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం చేపడుతున్న పనులు వెంటనే నిలుపుదల చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

ఎస్‌విడిసిపై అసత్య ప్రచారం తగదు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)


మాట్లాడుతున్న కరస్పాండెంట్ హరినారాయణ

శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలపై కొంత మంది చేస్తున్న అసత్య ప్రచా రాలు మాను కోవాలని కళాశాల కరస్పాండెంట్ అర్కటవేముల హరినారాయణ తెలిపారు. ఆ మేరకు సోమ వారం ఆయన మాట్లాడుతూ స్థానిక శ్రీకృష్ణ గీతా శ్రమం శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాలను 20ఏళ్లుగా నిర్వహిస్తున్నామన్నారు. కళాశాలలో ఉన్న సౌకర్యాలు, విద్యా విధానాలను బట్టి కళాశాలకు పర్మినెంట్ అఫిలియేషన్ వచ్చిందన్నారు. యూజీసీ నుంచి 2(ఎఫ్), 12(బి) కూడా వచ్చిందన్నారు. విద్యా ప్రమాణాల్లో మెరుగైన విధానాలు అవలంభిస్తున్నందుకు న్యాక్‌లో బి ప్లస్‌ప్లస్ గుర్తింపు కూడా వచ్చిందన్నారు. ఇవన్నీ సాధించడంతో కళా శాలకు అటానమస్ గుర్తింపు ఇచ్చారన్నారు. తాము అడ్మిషన్లు చేసుకునే సమ యంలో ఇలా అసత్య ప్రచారం చేస్తూ కళాశాల మంచి పేరును చెడగొ డు తున్నారన్నారు. ఇదంతా మూడవ వ్యక్తికి లాభం చేకూరేలా చేస్తున్నారే తప్ప ఈ అసత్య ప్రచారంలో నిజం లేదన్నారు. ఇలాంటి వారిపై న్యాయ, చట్ట పర మైన పోరాటం చేస్తామన్నారు. ప్రొద్దుటూరులో అటానమస్ సాధించిన ఏకైక కళాశాల శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల అని చెప్పుటకు చాలా సంతోషంగా ఉందన్నారు.


తహశీల్దార్‌కు వినతిపత్రమిస్తున్న రైతు నాయకులు

రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

అప్పుల బాధ తాళలేక ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు పత్తి రామ చంద్రారెడ్డి కుటుంబాన్ని ప్రభు త్వం ఆదుకోవాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఎవి రమణ కోరారు. మండలం బి. బక్కాయపల్లెకు చెందిన పత్తి రామచంద్రారెడ్డి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమేనన్నారు. ఆ మేరకు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మహబూబ్ బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడులు రాక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రైతు పత్తి రామచంద్రారెడ్డి కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందన్నారు. రైతు ఆత్మహత్య కింద పరి హారం అందించి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతు సేవాసమితి జిల్లా సభ్యులు మూలే రామాంజి నేయరెడ్డి, రైతులు మూలపాకు బాలగంగిరెడ్డి, నానబాల నరసింహ, మూలపాకు గంగిరెడ్డి, ఓబులేసు, శ్రీకాంత్‌రెడ్డి, మురళి పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం పదిలం

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రతి రోజూ యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని డిప్యూటీ డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఖాజా మోద్దీన్ తెలిపారు. సోమవారం తాళ్లపల్లి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి డిపిఎంయు నాగ శశిభూషణంరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో యోగాపై డాక్టర్ గుమ్మల సాయి చందన శిక్షణనిచ్చారు. ఈ సందర్భంగా ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ ప్రతి రోజూ ఉదయం యోగా చేసేలా అలవాటు చేసుకోవాలని కోరారు. యోగా చేస్తే ఆరోగ్య సమస్యలు కూడా తొలగిపోతాయాని తెలిపారు. ఏప్రిల్ 10వరకు యోగాపై వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు పృథ్వీ కుమార్, లక్ష్మిప్రియ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

రాంగోపాల్.. చరిత్ర తెలుసుకుని మాట్లాడాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్‌రెడ్డిపై టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆరోపణలు చేసేముందు చరిత్ర తెలుసుకోవాలని వైసిపి నాయకులు నంద్యాల హేమాద్రిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. తమలాగా సతీష్‌రెడ్డి అధికారులను బ్లాక్‌మెయిల్ చేస్తూ పులివెందుల పట్టణంలో భూ కబ్జాలు చేయలేదన్నారు. 1999 నుంచి 2019 వరకు ఏ రోజు కూడా తెలుగుదేశం టికెట్ కావాలని సతీష్ రెడ్డి కోరలేదన్నారు. టిడిపి అధిష్టానం గుర్తించి ఇచ్చిందన్నారు. 2004లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్య మంత్రి అయ్యాక పులివెందులకు ఎన్నో అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించారని, తద్వారా టిడిపి అభ్యర్థికి ఓటు బ్యాంక్ తగ్గిందన్నారు. సతీష్‌రెడ్డి కుటుంబ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని పేర్కొన్నారు. నిన్నటి ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి మెజారిటీ తగ్గిందని అన్నావు.. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు ఎలా జరిగింది అందరికీ తెలిసిందేనని పేర్కొన్నారు. అందులో భాగంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి మెజారిటీ తగ్గిందనేది అందరికీ తెలుసన్నారు.

ఆరోగ్యానికి పూర్తి భరోసా : ఎమ్మెల్యే 'వరద'

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పేదవాడు ఆర్థికంగా నిలబడేందుకే ముఖ్యమంత్రి సహాయ నిధి తోడ్పడుతుందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని 107 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ.82,04,279చెక్కులను సోమవారం ఆయన తన కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు యర్రన్న, గంజికుంట ఆంజనేయులు, మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ పన్ను పెంపును వ్యతిరేకించిన కౌన్సిల్

ప్రొద్దుటూరు : ట్రేడ్ లైసెన్స్ పన్ను 50 శాతం పెంచడానికి ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ వ్యతిరేకించింది. మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీదేవి అధ్యక్షతన సోమవారం సాయంత్రం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్లు బంగారురెడ్డి, ఆయిల్ మిల్ ఖాజా, కౌన్సిలర్లు గరిసపాటి లక్ష్మీదేవి మాట్లాడుతూ నాలుగేళ్లుగా పెంచని ట్రేడ్ లైసెన్సులు ఇప్పుడు పెంచాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని వారు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం చెబుతున్న సంపద సృష్టి అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఈ పెంపు విధానం ద్వారా ప్రజల్లో తమకు వ్యతిరేకత వస్తుందని తెలిపారు. దీనిపై పునరాలోచన చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్‌కు బదులుగా డిఇ దస్తగిరి సమావేశానికి హాజరయ్యారు. అధికారి మాట్లాడుతూ పెంపు నిర్ణయం కమిషనర్ ద్వారా తెలియజేస్తామన్నారు. సమావేశంలో వైసిపి కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు ధన్యవాదాలు

కడప అర్బన్ : గతంలో ప్రొద్దుటూరులోను, ప్రస్తుతం పావని ఏజెన్సీ ద్వారా క్లాప్ బండ్లు నడుస్తున్నాయని, వారికి జీవో నంబర్ 7 ప్రకారం రూ.18,500 ఇవ్వాలని ఆదేశాలిచ్చిన కడప కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి ఎస్.గోపీ, ఉదయ్ ధన్యవాదాలు తెలిపారు. కాంట్రాక్టర్‌తో ఫోన్లో మాట్లాడి పావని ఏజెన్సీ వారికి వెంటనే జీతాలు పెంచి ఇవ్వాలని తెలిపారన్నారు. పిఎఫ్,ఇఎస్‌ఐ అప్డేట్ కట్టే విధంగా చూడాలని కోరారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించాలి : ఎస్‌పి

కడప అర్బన్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఎస్‌పి ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం 'ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, కడప డిఎస్‌పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : డిఆర్‌ఒ

కడప : ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, అర్జీలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని డిఆర్‌ఒ విశ్వేశ్వర నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం సభ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ డిఆర్‌ఒ వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగావెళ్లి పరిశీలించి పారదర్శకంగా విచారించి నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ ఓబులమ్మ, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి,ఎస్డీసి వెంకటపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్మశానానికి దారి కల్పించండి

కడప అర్బన్ : శ్మశానానికి దారి కల్పించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మిషన్ రాష్ట్ర అధ్యక్షులు లెనిన్ ప్రసాద్ డిఆర్‌ఒ విశ్వేశ్వర నాయుడుకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్ సభ భవనంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తుమ్మలూరు ప్రజలతో కలిసి సమస్యను వివరించారు. మోకాళ్ళ లోతు దిగబడే పంట పొలాల్లో నుంచి మృతదేహాన్ని తీసుకెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. స్పందించిన డిఆర్‌ఒ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మిషన్ సభ్యులు నవీన్ కుమార్, సూర్యనారాయణ, రాము, గణేష్ పాల్గొన్నారు.

వైభవం.. శ్రీచౌడేశ్వరిదేవి జ్యోతి ఉత్సవాలు

కడప సిటీ : నగరంలోని ఎర్రముక్కపల్లిలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం నుంచి ఊరేగింపుగా బిందు సేవ నిర్వహించారు. అమ్మవారికి సేవలు చేస్తున్న ఆలయ అర్చకులు ప్రవీణ్ కుమార్ శర్మను ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు ఘనంగా సత్కరించారు. ఆదివారం రాత్రి శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారు జ్యోతిని ఆలయ అధ్యక్షులు కళ్యా సుధాకర్ వెలిగించారు. ఆలయ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి టేకూరి పుష్పాంగద, కోశాధికారి ఇడెం మల్లికార్జున, ఉపాధ్యక్షులు, రెబ్బ హరిబాబు, కొరముట్ల సుబ్బరాయుడు, టేకూరి సుదర్శన్, మోతుకూరి సుబ్బరాయుడు, వెలిగండ్ల సుబ్బరాయుడు, వెలిగండ్ల లక్ష్మయ్య, కమిటీ సభ్యులు కాల్వ వాగేష్, పూజల మురళి, కొరకూటి గోవిందు , ముప్పూరి గోపాల్, ఆలయ కమిటీ భజన బృందం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'చవ్వా'కు నివాళులర్పించిన శ్రీనివాసరెడ్డి

పులివెందుల టౌన్ : వైఎస్ మనోహర్‌రెడ్డి బావమరిది ప్రముఖ పారిశ్రామికవేత్త చవ్వా విజయశేఖర్ రెడ్డికి సోమవారం టిడిపి జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి నివాళులర్పించారు. పులి వెందులలో చవ్వా విజయశేఖర్‌రెడ్డికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. టిడిపి నాయకులు విశ్వనాథరెడ్డి, దేవిరెడ్డి సం జీవరెడ్డి, మాధవ రెడ్డి, జఫరుల్లా, సుదర్శన్ రెడ్డి, మోహన్ రెడ్డి, వలి పాల్గొన్నారు.